క్లుప్తంగా

అనారోగ్య బాధితులకు సాయం



బట్టేలంకలో ఆర్థిక సాయం అందిస్తున్న బుజ్జిరాజు, బోనం రాజు

మలికిపురం: మండలంలోని బట్టేలంకలో అనారోగ్యంతో బాధపడుతున్న బండారు వెంకట సత్యనారాయణకు రూ.10 వేలు, కాశి శ్రీనివాసరావుకు రూ.10 వేలను హైదరాబాద్‌కు చెందిన వసుధ ఫౌండేషన్ ఆర్థికసాయంగా అందించారు. వీరి అనారోగ్య పరిస్థితులను సంస్థ చైర్మన్ మంతెన వెంకటరామరాజు దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే వారు స్పందించి ఈ ఆర్థిక సాయాలను అందించినట్లు స్థానిక వసుధ ఫౌండేషన్ ప్రతినిధులు జంపన బుజ్జిరాజు, బోనం రాజు తెలిపారు. మంగళవారం వీరి చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన రాఘవులు, ఆంజనేయులు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ



కొత్తపేటలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎస్సై జ్వాలాసాగర్

కొత్తపేట: పేదలు, నిలువ నీడ లేని అభాగ్యులపై స్వామి వివేకానంద యోగాశ్రమం నిర్వాహకుడు ఆకుల శ్రీనివాస్ సేవా దృక్పథం అభినందనీయమని ఎస్సై జ్వాలాసాగర్ అన్నారు. యోగా మాస్టర్ శ్రీనివాస్ సేవా కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో అనాథలు, వృద్ధులు, యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కొత్తపేటలో పలువురికి ఎస్సై జ్వాలాసాగర్ చేతుల మీదుగా ఈ దుప్పట్లు పంపిణీ చేశారు. మండలంలో సుమారు 150 మందికి దుప్పట్లు పంపిణీ చేసినట్టు శ్రీనివాస్ తెలిపారు.

వైభవంగా దుర్గాదేవి పడిపూజ

కొత్తపేట: మండలంలోని వాడపాలెం చినవంతెన సెంటర్ సంతోషిమాత ఆలయం వద్ద కనకదుర్గాదేవి పడిపూజ వైభవంగా నిర్వహించారు. సంతోషిమాత ఆలయ కమిటీ సభ్యుడు, వైఎస్సార్ సీపీ నాయకుడు బండారు లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ఘనంగా చేశారు. మహిళలు నిర్వహించే పూజలకు ప్రత్యేకంగా పీటలు ఏర్పాటు చేశారు. ఆ పీటలపై తులసి, ఉసిరి మొక్కలు ఉంచగా సుమారు 200 మంది మహిళలతో ఆలయ అర్చకుడు కవి సుధాకర్, గ్రామ పురోహితుడు బాపట్ల శ్రీను ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయం వద్ద దీపోత్సవం నిర్వహించారు. అనంతరం భవానీ మాలధారుల కోసం అగ్నిగుండం ఏర్పాటు చేయగా సుమారు 100 మంది మాలధారులు అగ్నిగుండం తొక్కారు. బండారు లక్ష్మణ్‌ను భవానీ మాలధారులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వాడపాలెం పరిసర ప్రాంతాల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళాలు

మామిడికుదురు: అప్పనపల్లి బాలబాలాజీ స్వామి ఆలయంలో అమలు చేస్తున్న నిత్యాన్నదాన ట్రస్టుకు కొత్తపేట మండలం వానపల్లికి చెందిన దూనబోయిన సూర్యనారాయణ–నాగసుబ్బలక్ష్మి దంపతులు మంగళవారం రూ.10 వేలు విరాళంగా అందించారు. వారికి ఆలయ ఈఓ జి.మాధవి, ట్రస్టు బోర్డు చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ట్రస్టు బోర్డు సభ్యులు స్వామి వారి చిత్రపటం, ప్రసాదాలను అందించారు.

అయినవిల్లి: స్థానిక విఘ్నేశ్వరస్వామివారి ఆలయంలో అమలు చేస్తున్న నిత్యాన్నదాన పథకానికి సికింద్రాబాద్ వాస్తవ్యులు కొండా శ్రీనివాస్–శర్వాణి దంపతులు మంగళవారం రూ.10,116 విరాళంగా అందజేశారు. ఈ సొమ్మును ఆలయ చైర్మన్ గుత్తుల నాగబాబుకు అందజేశారు. దాతను అర్చకులు, వేదపండితులు సత్కరించి స్వామి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

బాలికల సంరక్షణపై అవగాహన

సఖినేటిపల్లి: సఖినేటిపల్లిలంక జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం బేటీ బచావో, బేటీ పఢావో కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల తెలుగు టీచర్ గుండేపల్లి ప్రభావతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పి.క్రాంతికుమారి, కె.చంద్రకళ ఆధ్వర్యాన పై కార్యక్రమం జరిగింది. బాలికలకు ఆరోగ్యం, సంరక్షణ, విద్యపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించవలసిన 1098 నంబర్ ఆవశ్యకతను వివరించారు. అలాగే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి కూడా బాల, బాలికలకు అవగాహన కల్పించారు. వీటితో పాటు వ్యక్తిగత శుభ్రతపైన, బాల్య వివాహాల వల్ల వచ్చే అనర్థాల గురించి కూడా వివరించారు. పాఠశాలలో విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేశారు. పాఠశాల హెచ్ఎం జి.మల్లికార్జునరావు, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వ వైఫల్యం

మామిడికుదురు: తుపాను వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని మండలి మాజీ వైస్ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, జెడ్పీ మాజీ చైర్మన్ నామన రాంబాబు, జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. మామిడికుదురు, పాశర్లపూడి గ్రామాల్లో మంగళవారం రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాలకు చెందిన టీడీపీ, జనసేన శ్రేణులు తుపాను వల్ల నష్టపోయిన రైతులను పరామర్శించి ధర్నా చేశారు. రైతులకు ప్రభుత్వం తక్షణం పరిహారం అందించి ఆదుకోవాలన్నారు. ఆ పార్టీల నేతలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే సీఎం ధ్యేయం

- ఎమ్మెల్యే చిట్టిబాబు
- గ్రామాల్లో వై ఏపీ నీడ్స్ జగన్

అయినవిల్లి: రాష్ట్రంలో ప్రతి పేదవాడు సంక్షేమంతో అభివృద్ధి అడుగులు వేయాలనేది సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మంగళవారం సిరిపల్లిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ కుడుపూడి శాంతాదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్యే చిట్టిబాబు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనులు, గ్రామ ప్రజల సంక్షేమం కోసం గడిచిన నాలుగేళ్లలో రూ.16.57 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. అలాగే గ్రామంలోని రోడ్డు వ్యవస్థను పటిష్ఠ పరిచినట్లు తెలిపారు. ఇంకా కొన్ని రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. అడగకుండా పేదల సంక్షేమానికి ముందుకొచ్చే సీఎం ఏవరైనా ఉన్నారంటే అయన జగన్‌మోహన్‌రెడ్డేనని అన్నారు. తొలుత ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పార్టీ పతాకాన్ని, గ్రామాభివృద్ధికి చెందిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు కుడుపూడి విద్యాసాగర్, విద్యార్థి విభాగం జిల్లా నాయకుడు మిండగుదిటి శిరీష్, అయినవిల్లి విఘ్నేశ్వరస్వామి ఆలయ చైర్మన్ గుత్తుల నాగబాబు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు కనుమూరి సత్యనారాయణరాజు తదితరులు ఉన్నారు.

బి.దొడ్డవరంలో..

మామిడికుదురు: సీఎం జగన్ సారథ్యంలోనే సంక్షేమ ప్రభుత్వం సాధ్యమైందని సర్పంచ్ చెల్లుబోయిన రామశివసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా బి.దొడ్డవరంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ వర్గానికి అన్యాయం జరగకుండా ప్రతి వర్గానికి న్యాయం చేసిన ఘనత వైఎస్సార్ సీపీ సర్కారుకు దక్కిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన నేత జగన్ ఒక్కరే అని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు కొమ్ముల రాము, జేసీఎస్ కన్వీనర్ జక్కంపూడి వాసు కోరారు. సమావేశంలో పార్టీ నేతలు కేదారిశెట్టి మల్లి, కాండ్రేగుల శ్రీనివాస్, తులా గోపాలకృష్ణ పాల్గొన్నారు.



పసుపల్లిలో సంక్షేమ పథకాల డిస్‌ప్లేను ప్రారంభిస్తున్న పార్టీ నాయకులు



బి.దొడ్డవరంలో వైఎస్సార్ సీపీ పతాకావిష్కరణలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

పసుపల్లిలో..

అంబాజీపేట: రాష్ట్రంలో సంక్షేమ పాలనకు చిరునామాగా సీఎం జగన్ చరిత్రలో నిలిచిపోతారని పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు అన్నారు. పసుపల్లిలో మండల జేసీఎస్ కన్వీనర్ దొమ్మేటి సత్యమోహన్ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సచివాలయం వద్ద గ్రామంలో ప్రజలు పొందిన సంక్షేమ లబ్ధి వివరాలను తెలిపే డిజిటల్ బోర్డును పీవీఎల్ ప్రారంభించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. మనకు మంచి చేస్తున్న జగనన్నను సీఎం చేసుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, గంటి శ్రీను, ర్యాలి వడియార్, మామిడిపల్లి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



వాడ్రేవుపల్లిలో అభివృద్ధి పనుల డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

అవిడిలో..

కొత్తపేట: రాష్ట్రంలోసంక్షేమ పథకాలు, సమగ్రాభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యమని అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు అన్నారు. మండలంలోని అవిడి సచివాలయం –2 పరిధిలో మంగళవారం సాయంత్రం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ రెడ్డి చంటి అధ్యక్షతన జరిగిన సభలో అధ్యక్షతన జరిగిన సభలో అముడా చైర్మన్ డేవిడ్‌రాజు, ఎంపీపీ గంగాధరరావు, మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ముందుగా పార్టీ పతాకాన్ని డేవిడ్‌రాజు ఆవిష్కరించారు. అనంతరం ఈ సచివాలయం పరిధిలో ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ), పరోక్ష ప్రయోజనాలు (నాన్ డీబీటీ) కింద మొత్తం సుమారు రూ.20.66 కోట్ల లబ్ధిని ఆయా పథకాల వారీగా డిస్‌ప్లే చేయగా డేవిడ్‌రాజు ఆవిష్కరించారు. అవిడి గ్రామంలోని రెండు సచివాలయాల ద్వారా రూ.40.01 కోట్లతో సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. అనంతరం వలంటీర్లు, గృహ సారథులకు లబ్ధిదారులకు ఇచ్చే ప్రశ్నావళి కిట్ బ్యాగులను అందచేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు దూళి సూరిబాబు, నేతల వెంకటలక్ష్మి, కొత్తపేట హెచ్‌డీసీ సభ్యుడు పల్లి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

వాడ్రేవుపల్లిలో..

పి.గన్నవరం: మండలంలోని వాడ్రేవుపల్లిలో మండల జేసీఎస్ కన్వీనర్ దొమ్మేటి దుర్గారావు ఆధ్వర్యంలో మంగళవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల డిజిటల్ బోర్డును, పార్టీ పతాకాన్ని దుర్గారావు ఆవిష్కరించారు. పార్టీ నాయకులు పితాని నర్సింహారావు, యల్లమెల్లి శ్రీనివాస్, కొంబత్తుల రాధాకృష్ణ, ములపర్తి అమరనాథ్, మంగం చిట్టిబాబు, పితాని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్వేదికరలో..

సఖినేటిపల్లి: అభివృద్ధికి, సంక్షేమానికి సీఎం జగన్ సారథ్యంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. మంగళవారం అంతర్వేదికర పంచాయతీ వద్ద ఇన్‌చార్జ్ ఎంపీడీవో బడుగు మంగాదేవి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ జరిగింది. ఎమ్మెల్యే రాపాక ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. తొలుత పంచాయతీ వద్ద సంక్షేమ పథకాల బోర్డుతో పాటు, మొత్తం సంక్షేమ పథకాల లబ్ధిదారుల సంఖ్య, ప్రతి పథకానికి పంపిణీ చేయబడిన మొత్తాన్ని హైలెట్ చేస్తూ డిస్‌ప్లే బోర్డును ఎమ్మెల్యే ఆవిష్కరించారు. జెడ్పీటీసీ దొండపాటి అన్నపూర్ణ, పార్టీ మండల అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొల్లాబత్తుల ధర్మారావు, నాయకులు దొంగ నాగసత్యనారాయణ, గెడ్డం అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం

మామిడికుదురు: విద్యకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. మొగలికుదురు, పాశర్లపూడి గ్రామాల్లో జెడ్పీ ఉన్నత పాఠశాలలకు జగనన్న గోరుముద్ద పథకం ద్వారా మంజూరైన వంట పాత్రలను మంగళవారం ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ ప్రతినిధులకు అందించారు. ఆయా గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను సమూలంగా మార్చి వేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఇంగ్లిషు మీడియం స్కూళ్ల ఏర్పాటు, నాడు–నేడు ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే చిట్టిబాబు సూచించారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీలు నెల్లి దుర్గాప్రసాద్, కొప్పిశెట్టి దుర్గాపార్వతీదేవి, సర్పంచ్ కొనుకు ప్రేమజ్యోతి, జేసీఎస్ కన్వీనర్ జక్కంపూడి వాసు, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కొమ్ముల రాము, పీఎంసీ కమిటీ చైర్మన్లు పిల్లి శ్రీనివాస్, కొల్లాబత్తుల మధువాసన్, పీఏసీఎస్ చైర్మన్ యూవీవీ సత్యనారాయణ, పార్టీ నేతలు కుసుమ శ్రీధర్, కడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మొగలికుదురులో వంట పాత్రలు అందజేస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

సఖినేటిపల్లి: దేశ చరిత్రలోనే మహిళలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి, నిత్యం సంక్షేమ పథకాల ద్వారా వారి ఆర్థికాభివృద్ధికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. మంగళవారం కేశవదాసుపాలెంలో ఎమ్మెల్యే రాపాక, యువ నాయకుడు రాపాక వెంకటరామ్‌తో కలసి అధికారులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బందితో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి సీఎం జగన్ పాలనలో ఆయా కుటుంబాలకు అందించిన సంక్షేమ ఫలాలు వివరించే బ్రోచర్లను ఎమ్మెల్యే అందజేశారు. సాంకేతిక కారణాల రీత్యా అర్హులకు పథకాలు అందకపోతే వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే రాపాక మాట్లాడుతూ, మహిళల కుటుంబాల్లో వెలుగులు నింపడమే సీఎం వైఎస్ జగన్ లక్ష్యమని అన్నారు. జెడ్పీటీసీ దొండపాటి అన్నపూర్ణ, ఎంపీపీ వీరా మల్లిబాబు, పార్టీ మండల అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్, గ్రామ శాఖ అధ్యక్షుడు యెనుముల చిట్టిబాబు, మహిళా అధ్యక్షురాలు మొల్లేటి మహేశ్వరి, సచివాలయ కన్వీనర్లు కొల్లాబత్తుల చిట్టిబాబు, గన్నాబత్తుల సత్యనారాయణ, పార్టీ నాయకులు యెనుముల సింహాచలం, నల్లి ప్రేమానందం, రుద్రరాజు రంగరాజు పాల్గొన్నారు.



కేశవదాసుపాలెంలో మహిళకు పథకాల బ్రోచర్ ఇస్తున్న ఎమ్మెల్యే రాపాక

జాతీయ స్థాయి హైజంప్ పోటీలకు అజయ్ ఎంపిక



పి.గన్నవరం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల గుంటూరులో రాష్ట్ర స్థాయిలో జరిగిన అండర్–14 హైజంప్ పోటీల్లో పి.గన్నవరం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి పైడి అజయ్ సిల్వర్ మెడల్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 16 నుంచి 20 వరకూ ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో అజయ్ పాల్గొంటాడని పాఠశాల హెచ్ఎం డీఎస్‌వీ ప్రసాద్ తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన అజయ్‌ను పీఎంసీ చైర్మన్ గూటం శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ యన్నాబత్తుల ఆనంద్, పీఈటీలు కె.భీమేంద్ర, వైఎస్ సతీష్, ఎం.దుర్గా ప్రసాద్, కె.సుభాషిణి, ఎస్.సాయిరామ్‌లు అభినందించారు.

దివ్యాంగుల పట్ల ఓర్పు, సహనంతో వ్యవహరించాలి

కొత్తపేట: దురదృష్టవశాత్తూ మానసిక, శారీరక దివ్యాంగులుగా పుట్టిన వారిపై ఎంతో ఓర్పు, సహనంతో వ్యవహరించాలని అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రత్యేక శిక్షకులను కోరారు. ఈ నెల 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని స్థానిక గౌతమీ నగర్ ఎంపీపీ ప్రాథమిక పాఠశాల భవిత (దివ్యాంగుల ఫిజియోథెరపి, ప్రత్యేక శిక్షణ) కేంద్రంలో మంగళవారం దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ గంగాధరరావు అధ్యక్షతన జరిగిన సభలో అముడా చైర్మన్ డేవిడ్‌రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మేనరిక వివాహాల కారణంగా పుట్టే పిల్లలు వివిధ అంగవైకల్యాలతో పుడుతున్నారని, మేనరిక వివాహం తప్పనిసరి అయినప్పుడు పరీక్షలు చేయించుకుని వావాహాలు చేసుకోవాలన్నారు. అనంతరం కేంద్రం మానసిక ప్రతిభావంతులతో కేక్ కట్ చేయించారు. వారికి ప్రభుత్వం సరఫరా చేసిన మూడు సీపీ చైర్స్, రెండు వీల్ చైర్స్, ఒక ట్రై సైకిల్, ఆరుగురికి ట్యాబ్ అండ్ కీప్యాడ్‌లు పంపిణీ చేశారు. గత నెల 8న అంబాజీపేటలో దివ్యాంగులకు జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలకు ఈ సెంటర్ నుంచి 22 మంది పాల్గొనగా 16 మంది వివిధ స్థాయిల్లో విజేతలుగా నిలిచారు. వారికి ప్రభుత్వం పంపిన మెడల్స్, సర్టిఫికెట్స్, బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బూసి జయలక్ష్మి, ఎంఈఓ–2 కె.లీలావతి, పంచాయతీ సభ్యురాలు పిల్లి శ్రీలక్ష్మి, దివ్యాంగుల ప్రోత్సాహకుడు కొప్పిశెట్టి చంద్రశేఖర్, ఐఈఆర్‌టీలు కేతా వెంకటేశ్వరరావు, కె.సత్యనారాయణ, సహాయకురాలు బి.దుర్గ, అవిడి పాఠశాల ఎస్ఏ లక్ష్మీకుమారి, విద్యాశాఖ సీఆర్‌పీలు, ఎంఆర్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.



మానసిక దివ్యాంగులకు వీల్ చైర్స్, ట్యాబ్స్ అందజేస్తున్న అముడా చైర్మన్, ఎంపీపీ

విజయమే లక్ష్యంగా ముందుకు

మలికిపురం: వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ శ్రేణులు ముందుకు సాగాలని ఎమ్మెల్యే రాపాక వర ప్రసాదరావు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని లక్కవరంలో జరిగిన గ్రామ శాఖ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ శాఖ పార్టీ నూతన అధ్యక్షుడిగా ముదునూరి విష్ణుమూర్తి రాజును నియమించారు. ఆయనకు పార్టీ కండువా, పూలమాలలు వేసి ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలంతా ఐకమత్యంగా ముందుకు సాగాలని, ప్రతిపక్షాల ఎత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. సీఎం జగన్ అమలు చేస్తున్న ప్రజాహిత సంక్షేమ పథకాలను ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలను కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బల్ల ప్రసన్నకుమారి, మండల పార్టీ అధ్యక్షులు అడబాల వీరబ్రహ్మాజీరావు, నాయకులు మంగెన సింహాద్రి, కేఏస్ఎన్ రాజు, కొడవటి దొరబాబు, ఎంపీటీసీ చిట్టాల శ్రీను, ముప్పర్తి త్రిమూర్తులు, యాండ్ర రాంబాబు, దారా సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



లక్కవరం గ్రామ అధ్యక్షుడు ముదునూరిని అభినందిస్తున్న ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు

పశువైద్యశాల వద్ద పాడి రైతు ఆందోళన

అయినవిల్లి: మండల పశువైద్యశాల వద్ద తొత్తరమూడి కె.పెదలంకకు చెందిన పాడి రైతు వారా రమణ ఆందోళన చేశారు. తనకు చెందిన నెల వయస్సున్న లేగ దూడకు వెటర్నరీ అసిస్టెంట్ భద్రపాముల మందు ఇచ్చాడన్నారు. ఆ మందు వికటించి తన లేగ దూడ అస్వస్థతకు గురై చనిపోయిందన్నారు. గతంలో కూడా ఈ మందు వల్ల తన దూడలు చనిపోయాయన్నారు. తనకు గడువుమీరిన మందులు ఇచ్చారని ఆయన ఆందోళన చేశారు. నాలుగేళ్లుగా పశువుల వైద్యుడు లేక అతడు ఏ మందు ఇస్తే అదే దిక్కయిందన్నారు.

పోస్టల్ ఉద్యోగుల సమ్మె

ఆలమూరు: మండలంలోని వివిధ గ్రామాల్లోని పోస్టల్ ఉద్యోగులు మంగళవారం నుంచి సమ్మె చేపట్టారు. ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ పిలుపు మేరకు చేపట్టిన ఈ సమ్మెతో మండల వ్యాప్తంగా పోస్టల్ సేవలు నిలిచిపోయాయి. ఆలమూరులో హెడ్ పోస్టాఫీసు ఆవరణలో ఏర్పాటు చేసిన నిరసన శిబిరంలో దీర్ఘకాలికంగా ఉన్న తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ నినాదాలు చేశారు. సివిల్ సర్వెంట్ హోదాల ఇవ్వాలని, ఇంక్రిమెంట్లు అమలు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్‌ను రూ.ఐదు లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఏడో వేతన కమిటీలో జీడీఎస్‌లకు అమలు కాని అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

కార్తిక వనసమారాధన

ఆలమూరు: స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద మంగళవారం కార్తిక వన సమారాధన ఘనంగా జరిగింది. మండల విద్యుత్ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రామచంద్రపురం డీఈ వై.విజయానంద్, మండపేట ఏడీఈ శ్రీధర్, ఇన్‌చార్జి జేఈ వై.లక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత సబ్‌స్టేషన్ ఆవరణలో ఉన్న ఉసిరిచెట్టుకు సిబ్బంది ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్తిక వనసమారాధనలో సుమారు 500 మంది భక్తులు పాల్గొన్నారు. అనంతరం విద్యుత్ ఉన్నతాధికారులకు ఘన సత్కారం జరిగింది. ఏటా క్రమం తప్పకుండా కార్తిక వనసమారాధధను ఏర్పాటు చేస్తున్న సిబ్బందిని స్థానికులు అభినందించారు.

రావులపాలెం: స్థానిక అరటి మార్కెట్ యార్డు సమీపాన మంగళవారం సమతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కార్తిక వనసమారాధన నిర్వహించారు. ఉసిరిచెట్టు వద్ద స్వామి, అమ్మవార్లకు సంఘ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన కార్తిక వనసమారాధనలో పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో మార్కేండులు, తాతారెడ్డి, ఎస్‌వీఆర్ కృష్ణారెడ్డి, పడాల సుభాకరరెడ్డి, సత్తి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో ఉసిరి చెట్టు వద్ద పూజలు చేస్తున్న అధికారులు, సిబ్బంది

ఏకాదశ రుద్రుల దర్శనానికి బస్సుల ఏర్పాటు

అంబాజీపేట: కార్తిక మాసంలో శివుని ప్రతిరూపాలైన ఏకాదశ రుద్రులను ఏటా భక్తులు దర్శించుకునేందుకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నామని కొవ్వూరు ఏపీఎస్ఆర్టీసీ డిపో ఏడీసీ పి.సూర్యచంద్రరావు అన్నారు. గంగలకుర్రు అగ్రహారంలో వేంచేసిన ఉమా పార్వతీ సమేత వీరేశ్వర స్వామి, శ్రీ, భూ సమేత కేశవ స్వామి వార్ల ఆలయ ప్రాంగణంలో శివకేశవ యూత్, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో డిపో ఏడీసీ సూర్యచంద్రరావును ఘనంగా సన్మానించారు. ఏకాదశ రుద్రుల యాత్రకు రూపకల్పన చేసి రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులకు ఏకాదశ రుద్రుల దర్శనా లు కల్పించడం ఎంతో గొప్ప విషయమని పలువు రు పేర్కొన్నారు. సూర్యచంద్రరావు మాట్లాడుతూ ఈ ఏడాది ఏకాదశ రుద్రుల దైవ దర్శనాలకు భక్తుల నుంచి విశేషం స్పందన లభించిందన్నారు. మొదట సోమవారం ఐదు బస్సులతో ప్రారంభించి ఆఖరి వారంలో సుమారు 40 బస్సులతో ఈ యాత్రను విజయవంతంగా చేశామన్నారు. ఆఖరి సోమవారం కొవ్వూరు డిపో నుంచి భక్తుల రద్దీ పెరగడంతో బస్సుల్లేవని చెప్పామన్నారు. ఏటా ఏకాదశ క్షేత్రాలను దర్శించే విధంగా భక్తులకు బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు, మట్టపర్తి చంద్రశేఖర్, శ్రీపాద వెంకట రమణ, తాతా చిట్టిబాబు, అడపా పెదబాబు, శింగంశెట్టి తాతాజీ, మట్టపర్తి సూర్యప్రకాష్, పుల్లా రావు, గ్రంధి బాలాజీ, నందెపు సత్తిబాబు, బాసా చిన్న, శివ కేశవ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



జి.అగ్రహారంలో డిపో ఏడీసీ సూర్యచంద్రరావును సన్మానిస్తున్న శివకేశవ యూత్, గ్రామ ప్రజలు

ఆర్టీసీ ఉద్యోగుల నిరసన

రావులపాలెం: నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుతో మంగళవారం ఆర్టీసీ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. డిపోల్లోని ఉద్యోగులు మొదటి డ్యూటీ నుంచి ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. అలాగే భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నిరసన చేసినట్టు తెలిపారు. సమస్యలపై రాష్ట్ర నాయకత్వం దఫా దఫాలుగా ఎన్నో మోమెరాండంలు ఇచ్చినప్పటికీ అధికారులలో స్పందన లేకపోవడం వలన రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు.

రుణం ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిపై కేసు

ఆత్రేయపురం: మండలంలోని వద్దిపర్రు గ్రామానికి చెందిన ఉప్పే బాపిరాజు కోళ్లఫారం ఏర్పాటు చేసుకునేందుకు రూ.3 కోట్లు బ్యాంకు లోను ఇప్పిస్తానని అదే గ్రామానికి చెందిన చెందిన కొండేపూడి జ్యోతి రూ.53 లక్షలు వసూలు చేసిందని వచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై బీవై కిరణ్ కుమార్ తెలిపారు. లోన్ కోసం తాను కొండేపూడి జ్యోతిని సంప్రదించగా తనకి ప్రభుత్వ అధికారులు తెలుసని చెప్పి, రూ.కోటి సబ్సిడీ వస్తుందని చెప్పి నమ్మించి బ్యాంకు ఉద్యోగులకు, ప్రభుత్వ అధికారులకు ఇవ్వాలని రూ.53 లక్షలు దఫదఫాలుగా వసూలు చేసినట్లు ఫిర్యాదులో బాపిరాజు పేర్కొన్నారు. కొండేపూడి జ్యోతిపై ఫిర్యాదు దారుడు కోర్టు ద్వారా ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సమగ్ర భూ సర్వేతో రైతులకు ప్రయోజనం

మామిడికుదురు: మీ భూమి–మా హామీలో భాగంగా చేపట్టిన 'సమగ్ర భూ సర్వే'ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఎంపీపీ కుసుమ వనజ కుమారి పేర్కొన్నారు. ఈదరాడలో మంగళవారం సర్పంచ్ చుట్టుగుళ్ల లక్ష్మి అధ్యక్షతన జరిగిన 'జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష'లో ఎంపీపీ మాట్లాడారు. పూర్వం నుంచి భూ రికార్డులు సక్రమంగా లేక రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. వాటిని పక్కాగా నమోదు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డ్రోన్ ద్వారా సర్వే చేసి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామన్నారు. గ్రామంలో 1176 ఎకరాల భూమి ఉందని పంచాయతీ కార్యదర్శి పీవీఆర్‌కే రాజు తెలిపారు. సమావేశంలో వై.సూరిబాబు, వై.లక్ష్మయ్య, వి.ఆదిబాబు, చేట్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

45 మందికి ఉచిత కంటి పరీక్షలు

పి.గన్నవరం: మండలంలోని ముంగండ మంత్రవాది ఇందిరాకుమారి స్మారక గ్రామీణ వైద్యాలయంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 45 మందికి కంటి పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేసారు. నలుగురికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేసేందుకు నిర్ధారించారు. వేమగిరికి చెందిన పరమహంస యోగానంద కంటి ఆస్పత్రి సిబ్బంది సేవలు అందించారు. హోమియో వైద్యులు ఖండవిల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యం వహించారు.

ఆరోగ్య పరీక్షలకు వీఐపీ ప్రివిలైజ్ కార్డులు

రాజోలు: ఆరోగ్య పరీక్షలకు వీఐపీ ప్రివిలైజ్ కార్డులు ఎంతగానో దోహదపడతాయని తాటిపాక చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు అడబాల దొరబాబు అన్నారు. మంగళవారం తాటిపాక చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయం వద్ద విజయ క్లినికల్ ల్యాబొరేటరీస్ ఆధ్వర్యంలో వీఐపీ ప్రివిలైజ్ కార్డులను ఆవిష్కరించారు. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి ప్రాంతాలకు వెళ్లనవసరం లేకుండా అత్యాధునిక రోబోటిక్ టెక్నాలజీ పరికరాలతో తాటిపాకలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఫ్రీ హెల్త్ చెకప్ కూపన్లు పంపిణీ చేశారు.

ఘనంగా చండీహోమం

ఆలమూరు: మండలంలోని చింతలూరు నూకాంబిక అమ్మవారి ఆలయంలో మంగళవారం వైభవంగా చండీహోమం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ నూకపెయ్యి సూరిబాబు, ఈఓ ఎంఎస్ఆర్ కృష్ణ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన ఈ హోమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.